https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం/డిసెంబర్/24/2022
https://vijayamdaily.com



# రైతులను ఇబ్బంది పెడితే గద్దె దింపుతాం



-రైతులను నిలువున మోసం చేస్తున్నది కేంద్రప్రభుత్వం
-రైతులకు న్యాయం చేస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం
-ఖమ్మంలో బీఆర్ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రైతులను నట్టేట ముంచేది కేంద్రప్రభుత్వమని, అదే రైతులకు రైతు బంధు, రైతు బీమా పథకాలతో అనేక రైతు పథకాలను అమలు చేస్తూ వారికి న్యాయం చేస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతామధుసూదన్ రావు అన్నారు. తెలంగాణ అభివృద్ధిపై అడుగడుగున విషం చిమ్ముతున్న కేంద్ర ప్రభుత్వం రైతు కల్లాలు నిర్మించేందుకు ఇచ్చిన రూ.150 కోట్ల నిధులను తిరిగి ఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయడంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువనేత కేటీఆర్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నేడు ఖమ్మం నగరంలో ధర్నా చౌక్ నందు తెరాస పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాములు నాయక్, జడ్పీ చైర్మన్ కమల్ రాజ్, ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంపై అడుగడుగునా అక్కసుకాకుతూ తెలంగాణ రాష్ట్ర రైతులపై విషం చిమ్ముతున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని, నరేంద్ర మోడీని విధానాలను ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో ఖండించారు.దేశానికి రోల్ మోడల్ అని చెప్పుకునే గుజరాత్ లో సైతం రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందిస్తున్న చేయూత యావత్ దేశానికి ఆదర్శమని తెలిపారు.

మిగతా 2లో..

# టీఆర్ఎస్ పేరు బీఆర్ఎస్‌గా మార్చండి

-లోక్‌సభ స్పీకర్‌ను కలిసి లేఖను అందజేసిన బీఆర్ఎస్ ఎంపీలు
-బీఆర్ఎస్ కార్యాచరణ మరింత ఉధృతం
-పంట కల్లాలు నిర్మిస్తే అడ్డుకుంటారా
-కేంద్రంలో రైతు వ్యతిరేక సర్కార్
-దేశంలో తెలంగాణా మోడల్ అభివృద్ధి
-బల్క్ డ్రగ్ పార్క్ పై పచ్చి అబద్ధం
-విలేకరుల సమావేశంలో బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు, పార్లమెంట్ నేత కేశవరావు



ఖమ్మంప్రతినిధి, డిసెంబర్ 23(విజయంన్యూస్):
టీఆర్ఎస్ పేరు బీఆర్ ఎస్ గా మార్చుకున్న నేపథ్యంలో టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీని పార్లమెంట్ ఉభయ సభల్లో బీఆర్ఎస్ గా మార్చాలని కోరుతూ బీఆర్ ఎస్ పార్లమెంటరీ నేత కె.కేశవరావు, లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు నేతృత్వంలో పార్టీ ఎంపీలు శుక్రవారం రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్, లోక్ సభ స్పీకర్ ఓంబిర్లాను కలిసి లేఖ అందజేసినట్లు ఎంపీ నామ నాగేశ్వరరావు విలేకరులకు తెలిపారు. తమ విజ్ఞప్తికి రాజ్యసభ ఛైర్మన్ వెంటనే స్పందించారని నామ చెప్పారు.

మిగతా 2లో..

## ప్రయాణికులకు అందుబాటులోకి కొత్త
# సూపర్ లగ్జరీ బస్సులు

నేడు మంత్రి అజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం




(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
ప్రయాణికులకు వేగంగా సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) నిరంతరం కృషి చేస్తోంది. రవాణా రంగంలో వస్తోన్న మార్పులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ వినూత్న పద్ధతుల ద్వారా ప్రయాణికులకు చేరువ అవుతోంది. అందులో భాగంగానే ప్రయాణికుల సౌకర్యార్థం పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులను కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఅర్ సూచనల మేరకు

మిగతా 2లో..

# తొలిమెట్టు కార్యక్రమ పనులు పూర్తి చేయండి

వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులకు సూచించిన కలెక్టర్

ఖమ్మం, డిసెంబర్ 23 (విజయంన్యూస్)
తొలిమెట్టు కార్యక్రమ లక్ష్య సాధనకు కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తొలిమెట్టు కార్యక్రమ లక్ష్య సాధనలో వెనుకబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, సెక్టార్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు తొలిమెట్టు కార్యక్రమ అమలుపై గత నెలాఖరుకు సాధించాల్సిన ప్రగతి లక్ష్యం నిర్ధారించి, లక్ష్య సాధనకు చర్యలకై ఆదేశించనైనదని తెలిపారు. నవంబర్ మాసాంతానికి లక్ష్య సాధన చేయకపోవడంపై పటిష్ట కార్యాచరణ చేపట్టి, ఈ నెల 20 లోగా వందకు వంద శాతం అందరూ విద్యార్థులు ప్రగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు.

మిగతా 2లో..



# టీఆర్ఎస్ పేరు బీఆర్ఎస్‌గా మార్చండి

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్ పేరు మార్పుపై పార్లమెంట్ ఉభయ సభలు వెంటనే ప్రత్యేక బులెటిన్ విడుదల చేస్తాయని నామ పేర్కొన్నారు. ఇకపై బీఆర్ఎస్ కార్యాచరణ దేశ వ్యాప్తంగా మరింత ఉధృతంగా ఉంటుందని తెలిపారు. కేంద్రంలో ఉన్నది రైతు వ్యతిరేక ప్రభుత్వమని అన్నారు. ఉపాధి హామి పథకాన్ని పంట కల్లాలకు ఉపయోగిస్తే కేంద్రం తెలంగాణ ప్రభుత్వాన్ని కావాలనే అడ్డుకుంటుందని నామ ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను యావత్ రైతాంగం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం వంట కల్లాలు ఏర్పాటు చేస్తే వాటిని కేంద్రం అడ్డుకోవడమేమిటని ప్రశ్నించారు. దీన్ని రైతు వ్యతిరేక విధానాలు అనక మరేమనాలని అన్నారు. బీఆర్ఎస్ రైతుల పక్షపాతి అని, అందుకే రైతుల కోసం ఉపాధి హామి పథకం కింద వంట కల్లాలు ఏర్పాటు చేసిందని అన్నారు. అది చూసి కేంద్రం ఓర్వడం లేదన్నారు. 8 ఏళ్లలో తెలంగాణలో అభివృద్ధి దేశంలో ఎక్కడా జరగని విధంగా జరిగిందని, వ్యవసాయం పండుగలా మారిందన్నారు. రైతు సంక్షేమ కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతుకు సీఎం కేసీఆర్ వెన్నుదన్నుగా నిలుస్తూ తెలంగాణ మోడల్ను దేశంలో అమలు చేసేందుకు ముందుకు పోతున్నారని అన్నారు. ఈ 8 ఏండ్లలో కేంద్రం అడుగడునా ఆంక్షలు పెట్టి, తెలంగాణ ప్రభుత్వానికి ఆటంకాలు కల్పించిందన్నారు. నిధులు ఇవ్వకుండా, ఏ మాత్రం సహకరించకుండా అవాంతరాలు కల్పిస్తుందన్నారు. అయినా సీఎం కేసీఆర్ సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇప్పుడు పుష్కలంగా తాగు, నీరు అందడంతో తెలంగాణ పచ్చగా మారిందని, సీఎం కేసీఆర్ కృషి ఫలితంగా నేడు రాష్ట్రంలో ఒక కోటీ 60 లక్షల ఎకరాల్లో వంటలు పుష్కలంగా పండుతున్నాయని అన్నారు. నేడు దేశానికే తెలంగాణ అన్నపూర్ణగా మారి, అన్నం పెడుతుందని నామ అన్నారు. బల్క్ డ్రగ్ పార్క్ గురించి మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ పెద్ద అబద్ధం చెప్పారని అన్నారు. పార్లమెంట్లో మాత్రం తెలంగాణకు బల్క్ డ్రగ్ పార్క్ ఇచ్చేశాం.. రూ. 1000 కోట్లు మంజూరు



చేశాం.. రూ.300 కోట్లు కూడా విడుదల చేశామని పచ్చి అబద్ధం చెప్పారని దుయ్యబట్టారు. కానీ లిఖితపూర్వక సమాధానంలో మాత్రం ఆ ప్రస్తావనే లేదన్నారు. హైదరాబాద్లో బల్క్ డ్రగ్ పార్క్ కోసం అన్ని వసతులు ఏర్పాటు చేసుకున్నామని, మాకు ఇవ్వాలని అడిగినా కేంద్రం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వివక్షత చూపిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు బాగుండాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందని నామ అన్నారు. పార్టీ పార్లమెంటరీ నేత కె.కేశవరావు మాట్లాడుతూ తెలంగాణ మోడల్ అభివృద్ధిని దేశ వ్యాప్తంగా చేయాలన్నదే బీఅర్ఎస్ లక్ష్యమన్నారు. వ్యవసాయమే తమ పార్టీ ప్రధాన ఎజెండా అన్నారు. త్వరలోనే వివిధ రాష్ట్రాల్లో కిసాన్ సెల్స్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో పార్టీ రాజ్యసభ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, జోగినపల్లి సంతోష్ కుమార్, కే.ఆర్.సురేష్ రెడ్డి, లోక్ సభ సభ్యులు బీ.బీ.పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# తొలిమెట్టు కార్యక్రమ పనులు పూర్తి చేయండి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో 1 నుండి 5 వ తరగతికి 43,145 మంది విద్యార్థులు ఉండగా, నిర్దేశిత గడువు తర్వాత, ఈ నెల 21న విద్యార్థులకు పరీక్ష నిర్వహించినట్లు, ఇందులో ఇంకనూ 5,654 మంది విద్యార్థులు లక్ష్యం మేరకు కనీస విద్యా ప్రమాణాలు అందుకోలేక పోయారన్నారు. ఇంకనూ వెనుకబడ్డ విద్యార్థుల విషయంలో ఒక్కో విద్యార్థికి సంబంధించి, ఆయా విద్యార్థి ఏ సబ్జెక్టు లో వెనుకబడి ఉన్నది, సూక్ష్మంగా పరిశీలించి, విద్యార్థి వారిగా ప్రగతికి కార్యాచరణ రూపొందించి, వెంటనే అమలుచేయాలన్నారు. మండల విద్యాధికారులు వారి వారి పరిధిలో పాఠశాలలు సందర్శించి, విద్యార్థుల అభ్యాసన, ఉపాధ్యాయుల బోధన, తీసుకొనే చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. వెనుకబడ్డ పాఠశాలల రెగ్యులర్ విజిట్స్ చేసి, వారంలోపల కనీస విద్యా ప్రమాణాలు ప్రతి ఒక్క విద్యార్థి సాధించేలా మండల విద్యాధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తదుపరి లక్ష్య సాధన త్వరలో నిర్ధారించి తెలుపుతామన్నారు. సమీక్షలో లక్ష్య సాధనలో వెనుకబడ్డ పాఠశాల వారిగా ఎంత మంది పిల్లలు, ఏ ఏ సబ్జెక్టుల్లో సాధనలో వెనుకబడ్డది, కారణాలు, సాధనకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత



మొగిలి, జిల్లా విద్యాధికారి ఇ.ఎస్.ఎస్. శర్మ, ఏఎంఓ రవికుమార్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ, డిసిఎంఓ రాజశేఖర్, జెండర్ కోఆర్డినేటర్ ఉదయశ్రీ, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న భారత రాష్ట్రపతి భద్రాచలం పర్యటన

**ఖమ్మం, డిసెంబర్ 23 (విజయంన్యూస్)**

దేశ ప్రథమ మహిళ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనకు ఏర్పాట్లు ఘనంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఈ నెల 28వ తేదీన భారత రాష్ట్రపతి భద్రాచలం పర్యటన పురస్కరించుకొని విధులు కేటాయించిన జిల్లా అధికారులతో శుక్రవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఈ నెల 26వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెలిపాడ్లు ఏర్పాటు ప్రక్రియ గురించి ఆర్అండ్‌బి ఈఈ భీంలా ను అడిగి తెలుసుకున్నారు. పటిష్టమైన, కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని చెప్పారు. మహబూబాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలలో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభోత్సవాలు వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రపతి నిర్వహించనున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని ఎన్ఐసి సిబ్బందిని ఆదేశించారు. చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా 26 వ తేది వరకు కేటాయించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. రాష్ట్రపతి పర్యటించు ప్రాంతాల్లో అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని నియమించి,పట్టణాన్ని పరిశుభ్రంగా తయారు చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. అధికారులకు కేటాయించిన విధులను సకాలంలో పూర్తి చేయుటకు ముందస్తుగా పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని చెప్పారు. దేవాలయం వద్ద క్రిటికల్ కేర్ బాక్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్య నిపుణులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రత్యేక వార్డులు, అంబులెన్సు సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు. అంతర్జాల సేవలు అందుబాటులో ఉంచాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రత్యామ్నయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ మధుసూదనరాజు, డిపిఓ రమాకాంత్, విద్యుత్ శాఖ ఎస్ ఈ రమేష్, ఆర్ అండ్ ఈ ఈ భీమ్లా, పంచాయతీరాజ్ ఈ ఈ సుధాకర్, వైద్యాధికారులు శిరీష, రవిబాబు, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు స్వర్ణలత, రత్న కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

### ప్రయాణికులకు అందుబాటులోకి కొత్త

# సూపర్ లగ్జరీ బస్సులు

(మొదటిపేజీ తరువాయి)

రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో యాజమాన్యం నూతన బస్సులను కొనుగోలు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.392 కోట్ల వ్యయంతో అధునాతనమైన 1016 కొత్త బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. మొదటి విడతలో భాగంగా 630 సూపర్ లగ్జరీ, 130 డిలక్స్, 16 స్లీపర్ బస్సులను టెండర్ల ద్వారా కొనుగోలుకు ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఈ బస్సులన్నీ మార్చి, 2023 నాటికి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై కొన్ని కొత్త సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం శనివారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కొత్త బస్సులను జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి టీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, రవాణా, రహదారి మరియు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్దా ప్రకాశ్ తోపాటు ఇతర ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

**ట్రాకింగ్ సిస్టం.. పానిక్ బటన్!**

కొత్త సూపర్ లగ్జరీ బస్సులకు సాంకేతికతను జోడించడం జరిగింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బస్సుల్లో ట్రాకింగ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయం కల్పించడం జరుగుతుంది. వాటిని టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూం నకు అనుసంధానం చేయడం జరుగుతుంది. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురైతే పానిక్ బటన్‌ను నొక్కగానే టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూం నకు సమాచారం అందుతుంది. ఈ సమాచారం ద్వారా వేగంగా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారు. అలాగే, ప్రతి బస్సులోనూ సౌకర్యవంతమైన 36 రిక్లైనింగ్ సీట్లున్నాయి. ఎల్ఈడీ డిస్ ప్లే బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణికుల భద్రతకు బస్సుల్లో సెక్యూరిటీ కెమెరాల ఏర్పాటుతో పాటు ప్రతి బస్సుకు రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా కూడా ఉంటుంది. అత్యాధునికమైన ఫైర్ డిటెక్షన్ అండ్ అలారం సిస్టం(ఎఫ్ డీఏఎస్) ఏర్పాటు చేయడం జరిగింది. బస్సులో మంటల చెలరేగగానే వెంటనే ఇది అప్రమత్తం చేస్తుంది. ఉష్ణోగ్రత పెరిగిన అలారం ఆటోమెటిక్గా మోగుతుంది. అగ్నిప్రమాదాలు జరిగితే ఎఫ్ డీఏఎస్ విధానం వల్ల వెంటనే చర్యలు తీసుకోవచ్చు. ఈ సూపర్ లగ్జరీ బస్సుల్లో సెల్ ఫోన్ ఛార్జింగ్ సదుపాయంతో పాటు వినోదం కోసం టీవీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

# రైతులను ఇబ్బందిపెడితే గద్దె దింపుతాం

(మొదటిపేజీ తరువాయి)

కేసిఆర్ గారి నిర్ణయంతో జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పాలక తెలియజేసే విధంగా మొదలైన ప్రస్తావనం బీజేపీ కేంద్ర పెద్దల గుండెల్లో వణుకు పుట్టిస్తుందని తెలిపారు. కేసిఆర్ గారు స్థాపించిన జాతీయ పార్టీ బీఆర్ యస్ తో బీజేపీ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని , రైతులను అడుగడుగునా ఇబ్బంది పెడుతున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి ఇకనైనా కనువిప్పు కలిగాలని లేకపోతే యావత్ దేశ ప్రజలు గోరి కట్టక మానరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తో పాటు, వైరా శాసనసభ్యులు రాముల నాయక్ గారు, ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, రఘునాధపాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, ఖమ్మం నగర మేయర్ నీరజ, ఖమ్మం జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరి రావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మార్కెట్ చైర్మన్ ప్రసన్న లక్ష్మీ, ఖమ్మం సిటీ సెంటర్ లైబ్రరీ చైర్మెన్ ఆసిఫ్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, పసుపులేటి మోహన్ రావు, ముత్యాల వెంకట అప్పారావు, చుంచు విజయ్ కుమార్, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు, రైతు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అత్యధిక సక్సెస్ రేట్ మాతృశ్రీలో








**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఖమ్మంలోని మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రంలో ఈ డిసెంబర్ నెలలో సంతాన ప్రాప్తి పొందిన వారికి అభినందన సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నీరజ గారు మాట్లాడుతూ కేవలం డిసెంబర్ నెలలోనే 25 మంది దంపతులలో 20 మందికి సంతాన ప్రాప్తి కలిగినట్లు అందుకు తాము ఎంతో సంతోషిస్తున్నట్లు తెలియజేశారు. సాధారణంగా సక్సెస్ రేటు 30% మాత్రమే ఉంటుందని, కానీ మేము ఈ డిసెంబర్ నెలలో 80% సక్సెస్ రేట్ ని సాధించినట్లు, ఇది మేము సూచిస్తున్న సమగ్ర జీవనశైలి మార్పులు, అత్యాధునిక వైద్య విధానాల వల్లనే సాధ్యమైందని తెలియజేశారు.ా సమగ్ర పరిశీలన – సంపూర్ణ పరిష్కారం.. మేము మా దగ్గరికి వచ్చిన దంపతులను సమగ్రంగా పరిశీలించి, వారి సమస్యను కూలంకుషంగా అర్థం చేసుకుంటామని, ఆ తర్వాత వారికి తగిన జీవనశైలి మార్పులను తెలియజేస్తామని, అలాగే తగిన మందులను ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మందులతో సమస్య ఫలితం రానప్పుడే, ఇతర ప్రక్రియలను సూచించడం జరుగుతుందని, వాటితో కూడా ఫలితం రానప్పుడే ఐవిఎఫ్ ను సూచించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరి గురించి ప్రత్యేక శ్రద్ధ.. మేము ప్రతి ఒక్కరి గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, వారికి చేసే ప్రతి ప్రక్రియకు ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవడం, ప్రతి ప్రక్రియను చాలా జాగ్రత్తగా చేయడము మా ప్రతేకత అని చెప్పారు. ఈ విధంగా మేము తీసుకుంటున్న జాగ్రత్తల వల్ల, సూచిస్తున్న జీవనశైలి మార్పుల వలన, అందిస్తున్న అత్యాధునిక వైద్య విధానాల వలన మా సెంటర్లో అత్యధిక సక్సెస్ రేట్ ను సాధిసు_న్నామని చెప్పారు. ఇంకా ముందు ముందు మరింత ఆధునిక విధానాలను, ప్రక్రియలను, పరికరాలను మాతృశ్రీలో అందు బాటులోకి తీసుకువస్తామని తెలియజేశారు. తద్వారా ఇంకా మెరుగైన సక్సెస్ రేట్ ని సాధిస్తామని తెలి యజేశారు. సంతాన ప్రాప్తి పొందిన దంపతులను హృదయ పూ ర్వకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీరజ, చైర్మన్ డాక్టర్ వీరేశ్వర్, ఎంబ్రియా లజిస్ట్ రాజేష్, సంస్థ మేనేజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మెగా రక్తదాన శిబిరానికి అనూహ స్పందన

## 240 మంది వరకు రక్తదానం చేసిన దాతలు –ఇదే స్ఫూర్తిని కొనసాగించండి ఏరియా జిఎం జి వెంకటేశ్వర్ రెడ్డి .



**మణుగూరు రూరల్ డిసెంబర్ 23 (విజయం న్యూస్)**

రక్తం దానం చేయటం అంటే వేరొకరి ప్రాణాలు కాపాడడటమేనని రక్తదానం చేసిన వారందరూ కూడా తమ దృష్టిలో దేవుళ్ళని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఏరియా జిఎం జి వెంకటేశ్వర రెడ్డి అభినందించారు. మంచి మనసుతో మణుగూరులో ఏ సామాజిక కార్యక్రమం ఏర్పాటుచేసిన విజయవంతం అవుతుందని మెగా రక్తదాన శిబిరం జయప్రదం కావటమే అందుకు నిదర్శనం అని ఆయన ప్రశంసించారు, సింగరేణి డే సందర్భంగా మణుగూరు ఏరియా సింగరేణి బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏరియా సింగరేణి యాజమాన్యం సహకారంతో భరోసా వెల్ఫేర్ సొసైటీ,సింగరేణి ముస్లిమ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో శుక్రవారం నాడు పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి దాతల నుండి అనుహ్య స్పందన లభించింది, సుమారు 240 మంది రక్తదానం చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు, ఏరియా జిఎం జి వెంకటేశ్వర్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు నేను సైతం అంటూ ఆయన కూడా రక్తదానం చేసి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారు ఏరియా బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ నేతృత్వంలో తొలిసారిగా చేపట్టిన సామాజిక సేవ కార్యక్రమం మెగా రక్తదాన శిబిరం విజయవంతానికి గత మూడు రోజులుగా బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ కమిటీతోపాటు, భరోసా వెల్ఫేర్ సొసైటీ,సింగరేణి ముస్లింస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ మరియు సింగరేణి సేవా సమితి సభ్యులు సామాజిక కార్యకర్తలు,ఏరియాలోని వివిధ గనులు డిపార్ట్మెంట్లలో రక్తదానం చేద్దాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదంతో గ్రూపు మీటింగ్ల ద్వారా రక్తదాన ప్రాధాన్యతను విస్తృత ప్రచారం నిర్వహించడం కార్మిక సంఘాలతో పాటు అన్ని వర్గాల దాతలు స్పందించడంతో రక్తదాన శిబిరం విజయవంతం అయిందని మహిళా మణులు సైతం కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనడం పట్ల లక్ష్మీపతి గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా కార్యక్రమం అన్ని విధాలుగా విజయవంతం కావడానికి ప్రోత్సహించిన ఏరియా జిఎం జి వెంకటేశ్వరరెడ్డి కి దాతలకు ఇతర అధికారులకు సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు సేకరించిన రక్తాన్ని భద్రాచలానికి చెందిన రెడ్ క్రాస్ సొసైటీ వారికి మరియు ఖమ్మానికి చెందిన సంకల్ప బ్లడ్ బ్యాంకుకు అందజేశారు, దాతలకు ప్రశంస పత్రం తో పాటు చిరు కానుకను పండ్లను నిర్వాహకులు అందజేశారు, ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో రక్తదానం చేసిన వారందరికీ జ్యూస్ ప్యాకెట్లను అందజేశారు, ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా సింగరేణి వైద్య విభాగం వైద్యులను వైద్య సిబ్బందిని కూడా అప్రమత్తంగా ఉంచారు, ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం డి లలిత్ కుమార్, మణుగూరు ఓసి ప్రాజెక్ట్ అధికారి బి శ్రీనివాసచారి,ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి జి సునీతా వెంకటేశ్వర రెడ్డి, సింగరేణి లేడీస్ క్లబ్ కార్యదర్శి అనితా లలిత్ కుమార్, ఎస్ రమేష్,మరియు బైరెడ్డి వెంకటేశ్వర్లు,ఎం లింగబాబు, ఎండి మదార్ సాహెబ్, సింగరేణి వైద్యులు, శేషగిరిరావు ,సురేష్, సింగరేణి బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, భరోసా వెల్ఫేర్ సొసైటీ, సింగరేణి ముస్లిమ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డి శ్రీనివాస్, వరుణ్, షేక్ అబ్దుల్ రవూఫ్, డి వీరభద్రయ్య, అబ్దుల్ నబీ,ఎండీ అమీనుద్దిన్,బి శ్రీనివాస్, జి ఉపేందర్, సిహెచ్ అశోక్, వి రాజేష్, వి వెంకటరత్నం, సిహెచ్ వెంకట్, ఎండి షాబుద్దీన్ ,ఎండి ముజఫర్ ,షేక్ యాకూబ్ పాషా, జిటిఆర్ ప్రసాద్, ఎండి హబీబ్, ఎం పద్మావతి సింగరేణి సేవా సమితి సభ్యులు నా సర్ పాషా సేవా కార్యదర్శి షాకిరా సంధ్య తదితరులు పాల్గొన్నారు,

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

- జీసస్ చరిత్ర స్ఫూర్తి దాయకం
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్
- ఓర్పు సహనానికి ప్రతీక జీసస్
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్



**(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్)**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో శుక్రవారం జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచి పెట్టారు. అనంతరం దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. క్రీస్తు పుట్టుక యూదుల వంశానికి గొప్ప వరమని అన్నారు. నాడు వివక్షకు గురవుతున్న ప్రజల పక్షాన పోరాడి వారిని బంధ విముక్తి చేశారని తెలిపారు. మానవాళి రక్షణకు జీసస్ చేసిన సేవలను కొనియాడారు.నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...జీసస్ జీవిత చరిత్ర ఆధర్శనీయమని అని అన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఓర్పు, సహనంతో ఎలా ఉండాలో జీసస్ క్రీస్తు నుండి నేర్చుకోవాలని అన్నారు. జీసస్ క్రీస్తు దయతో వచ్చే ఏడాది డిసెంబర్ 25 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంకా ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం క్రైస్తవులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్ దాబ్రియెల్ ప్రతేక ప్రార్థనలు నిర్వహించి, జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులను,జిల్లా నాయకులను, కార్యకర్తలను ఆశీర్వదించారు. నిరంతరం పార్టీ సుభిక్షంగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8 వ డివిజన్ కార్పొరేటర్ లాకావాత్ సైదులు, 5 వ డివిజన్ కార్పొరేటర్ పల్లెబోయిన భారతి చంద్రం, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, ఖమ్మం నగర బీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, గజ్జెలి వెంకన్న,డివిజన్ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, ఏసబోయిన శ్రీశైలం, కామ అశోక్, కాళంగి కనకరాజు, నాగటి చంద్రం, భూక్యా బాలాజీ, బచ్చలికూర నాగరాజు,యువజన నాయకులు జేర్రిపోతుల అంజిని, షేక్ వసీం,పేరం యశ్వంత్ వర్ధన్, నాని, యడవల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభ జయప్రదం చేయండి

**బూర్గంపహాడ్, డిసెంబర్ 23(విజయం న్యూస్ )**



తెలంగాణ వ్యవస్థాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభ జయప్రదం చేయాలని. సారపాక సుందరయ్య నగరంలో శుక్రవారం శుక్రవారం జనరల్ బాడీ మీటింగ్ ఎస్.కె అబిదా అధ్యక్షతన జరిగిన. జనరల్ బాడీ మీటింగ్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే బహిరంగ సభని జయప్రదం చేయాలని సుందరయ్య నగరంలో పోస్టర్లు ఆవిష్కరణ వ్యవసాయ కార్మిక సంఘం జెండా ఎగరవేస్తూ రాష్ట్ర బహిరంగ సభ ని మహాసభలను జయప్రదం చేయాలని నినాదాలు చేస్తూ డిసెంబర్ నెల 29న జరగబోయే. బహిరంగ సభకి సుందరయ్య నగరం నుండి ఇంటికో మనిషి ఊరుకో బండి అనే విధంగా కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శిపాపినేని సరోజన, సిఐటియు మండల నాయకులు కనకంవెంకటేశ్వర్లు, కౌలూరి నాగమణి, బోళ్ల ధర్మ, సాధిక, బత్తుల ఏడుకొండలు, నాగమణి, పండు, రాజేష్, పవన్, కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఏన్కూరు, డిసెంబర్ 23 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గుడ్ న్యూస్ ఉన్నత పాఠశాల లో సెమి క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ తాత వేషధారణలో చిన్నారులు అలరించారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజున ఈ పండుగను జరుపుకుంటారు. క్రైస్తవులు ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ బ్రిటో, ఆర్సీఎం చర్చ్ ఫాదర్ జోజప్ప, తహసిల్దార్ ఖాసీం, ఎస్సై సాయి కుమార్, ఎంఈఓ జయరాజు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులకు సన్మానం



**ఏన్కూర్, డిసెంబర్ 23 (విజయం న్యూస్)**

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏన్కూర్ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పలువురు రైతులకు సన్మానం కార్యక్రమం జరిగింది. ఏన్కూరు చెందిన నాగభూషణం, వెంకటేశ్వరరావు, నరసింహారావు లను బిజెపి నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, మోరబోయిన కృష్ణ, ఈలప్రోలు వెంకన్న, రెంటపల్లి నారాయణ, ఆది నరేష్, వజినేపల్లి దర్గయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి వాహనానికి నెంబర్ ప్లేటు తప్పనిసరి

## -ఎస్సై సాయి కుమార్

**ఏన్కూరు, డిసెంబర్ 23 (విజయం న్యూస్)**




ప్రతి వాహనానికి నెంబర్ ప్లేటు తప్పనిసరిగా ఉండాలని ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఖమ్మం జిల్లా సీపీ ఉత్తర్వుల మేరకు ఏసిపి, సీఐ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుంచి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు నెంబర్ ప్లేట్ లేని, నెంబర్లు సరిగా లేని 65 వాహనాలను గుర్తించి చలానా వేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నెంబర్ ప్లేట్లు వాహనాలకు పెట్టింతవరకు ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. దొంగతనాల నియంత్రణకు ఇది ఉపయోగపడుతుందని ఎస్సై సాయికుమార్ తెలిపారు ప్రమాదాలు నివారించడానికి కూడా దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కూడా తమ వాహనానికి నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని నెంబర్ సరిగా ఉంచాలని ఎస్సై కోరారు.

# కామల్ల "సుబ్లేడు" సుందర్ కి కళారత్న అవార్డు



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 23 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన కామల్ల సుందర్ నిరుపేద కుటుంబంలో పుట్టి,ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ,జానపదకళాకారుడు ,గాయకుడు,గేయరచయిత ,సినీనటుడు, సామాజిక స్పృహకలిగిన స్నేహశీలి,వృత్తినిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు,ఆట పాటలందు అందేవేసినచెయ్యి, భావితరాలకు బాసటగా,నిత్యవిద్యార్ధిగా,భావితరాలకు గురువుగా,ఎందరికో చిరపరిచితుడుగా,డూప్ బాబుమోహన్(ఎర్రబాబు) గా,పేరుతెచ్చుకున్న ఉపాధ్యాయులు కామల్ల సుబ్లేడు సుందర్ కి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సంస్థ నుండి జాతీయ కళారత్న అవార్డు అందుకోవడం ఆనందదాయకంగా ఉంది అన్నారు తగిన పురస్కారంగా భావిస్తూ,ఇలాంటి జాతీయ పురస్కారాలు గతంలో కూడా 35 అవార్డులు అందుకున్నానని ఇకముందు కూడా మరెన్నో అవార్డులు పొందేందుకు కళామతల్లి దీవెనలు సదా ఉండాలని,ఈ అవార్డు ద్వారా మరింత చైతన్యవంతమైన కళాకారుడుగా ఎదుగుటకు పట్టుదలతో కళా నాటక రంగాలకు తోడ్పాటునందిస్తానని బహుజన సాహిత్య అకాడమీ వారితో అన్నారు పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఆదర్శ ఉపాధ్యాయుడిగా ఉంటు ,జాతీయ స్థాయి అవార్డు గ్రహీత కామల్ల సుబ్లేడు సుందర్ బహుజన సాహిత్య అకాడమీ సంస్థకు కళాభినందనలు తెలిపారు ( మూడు ఫోటోలు పెట్టగలరు సార్ )

# రాబోయే ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ స్థానంలో జనసేన పార్టీ పోటీ



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

రాబోయే ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ స్థానంలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దుంపటి శ్రీనివాస్ తెలిపారు. జనసేన పార్టీ ఖమ్మం నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించిన మిరియాల రామకృష్ణను బలపరచి, జిల్లాలో పార్టీ బలోపేతం కోసం పని చేయాలని జనసేన పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో బైపాస్ రోడ్డు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జనసేన పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయకులు మాట్లాడారు . ఈ సమావేశంలో నియోజకవర్గంలో పార్టీ బలోపేతం గురించి , పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలు గురించి చర్చించారు. పార్టీని సంస్థాగత నిర్మాణం చేసుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ, రానున్న సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు దుంపటి శ్రీనివాస్, మిరియాల జగన్మోహన్, జిల్లా నాయకులు సాదిక్ అలీ, దేగల రాము, మెడబోయిన కార్తీక్, గుంత అనూష, బండారు రామకృష్ణ, అజయ్ యాసమనేని, కళ్యాణ్ కిశోర్, కొండాపవన్, డేవిడ్, ప్రభాకర్, గుండ్ల పవన్ కళ్యాణ్, గుంత సత్యనారయణ, సాయి, పుల్లారావు లింగాల, మాలిక్, శ్రీకాంత్, దేవేందర్, రమణ కుమార్ పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా మురారి.

**(ఖమ్మం-విజయంన్యూస్)**



తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ టీయుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఖమ్మం కు చెందిన సామినేని కృష్ణ మురారి ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రామనారాయణ ఈ విషయాన్ని శుక్రవారం మీడియా కు తెలియజేశారు. మురారి 25 సంవత్సరాలుగా వివిధ మీడియా సంస్థలలో రిపోర్టర్ గా పనిచేశారు. యూనియన్లో చురుకుగా వ్యవరించే మురారి కృషి ని గుర్తించి రాష్ట్ర కౌన్సిల్ కు ఎంపిక చేసినట్లు రామనారాయణ తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా మురారి మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యునిగా ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, గతంలో మాదిరి భవిష్యత్ లోను యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మురారి ఎంపిక పట్ల జిల్లా కు చెందిన పలువురు జర్నలిస్టులు వివిధ రంగాల ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు మురారి కి అభినందనలు తెలియజేశారు.

# మచ్చ నరసింహారావు ని పరామర్శించిన డాక్టర్ చందా సంతోష్



**అశ్వాపురం, డిసెంబర్ 23,(విజయం న్యూస్)**

మండలంలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మచ్చ నరసింహారావు రోడ్డు ప్రమాదంలో బైక్ స్కిడ్ అయి కాలు ఫ్రాక్చర్ అయిన విషయం తెలుసుకొని శుక్రవారం వారిని పరామర్శించిన టీపీసీసీ సభ్యుడు, పినపాక నియోజకవర్గం కన్వినర్ డా" చందా సంతోష్ కుమార్. ఈ కార్యక్రమంలోకాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, ఎంపీటీసీ బేతం రామకృష్ణ, మండల బీసీ సెల్ నాయకులు బచ్చు వెంకటరమణ, నాయకులు తూము వీరరాఘవులు, గుత్తికొండ పాములు, గొడ్ల నాగేశ్వరరావు కర్నే ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి. -జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ

**అశ్వాపురం, డిసెంబర్ 23,(విజయం న్యూస్)**



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకగా బట్టలు పంపిణీ చేసినా జడ్పిటిసి సూదిరెడ్డి సులోక్షణ.ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూఅన్ని మతాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాల వారిని గౌరవిస్తూ ప్రభుత్వపరంగా పండుగలను నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంది అని, గత ప్రభుత్వాలకు భిన్నంగా ప్రభుత్వం పండగలు ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. పండగల నిర్వహణకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి అందరు సంతోషంగా జరుపుకునేలా చూస్తుంది అని , రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తుంది అన్నారు. క్రైస్తవ సోదరి సోదరీమణులు పండగని సంతోషంగా జరుపుకోవాలని ఏసుప్రభువు ఆశీస్సులు మనందరిపై ఉండాలని అన్నారు. సీఎం కేసీఆర్ అన్ని మతాల, కులాలను గౌరవించి బతుకమ్మ పండుగ హిందువులకు, రంజాన్ పండుగకు ముస్లింలకు, క్రైస్తవులకు క్రిస్మస్ కు బట్టలు పంపిణీ చేస్తున్నారన్నారు. ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఎంపీటీసీ కందుల దుర్గాభవాని, తహసిల్దార్ సురేష్ కుమార్,అధికారులు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# జనవరి 1న ఖమ్మంలో ఆధ్యాత్మిక సభ



**ఖమ్మం డిసెంబర్ 23.**

ప్రస్తుత దేశ సమకాలిన పరిస్థితుల నేపథ్యంలో మన బాధ్యత అనే అంశంపై కొత్త సంవత్సరం జనవరి 1వ తేదీన ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు ఆధ్యాత్మిక సభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మౌలానా జబిన్ ఉల్లా కాశ్మీర్ ర్ జిల్లా యువజనులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మౌలానా సయ్యద్ ఇహ్ స్ సాన్ ఉద్దీన్ సాహెబ్ , హాఫిజ్ మహమ్మద్ జక్కి ఉల్ల ల అధ్యక్షత, పర్యవేక్షణలో నిమ్రహ్ మసీదు లో ఈ సభ జరగనుందని పేర్కొన్నారు. సభకు ముఖ్య అతిథులుగా ముక్తి ఉబేదుల్లా సాహబ్ అల్ హ స్ అది, ముఫ్తీ అబు బ కర్ జా బీ ర్ సాహెబ్ లు పాల్గొని ప్రసంగిస్తారని వెల్లడించారు.

# తెలుగు ప్రజలు మర్చిపోలేను వ్యక్తి పీవీ: పువ్వాళ

**- దేశ ఆర్థిక వ్యవస్థలో గుణాత్మక మార్పునకు బీజం వేసిన యోధుడు**

**- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పి వి నరసింహారావు వర్దంతి వేడుకలు**

**-పివి నరసింహారావు వర్ధంతి సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి పీవీ నరసింహారావు అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కొనియాడారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో శుక్రవారం పీవీ నరసింహారావు 18వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పీవీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ....పాములపర్తి వేంకట నరసింహారావు ఒక న్యాయవాది, భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా 1991 నుంచి 1996 దాకా పనిచేశాడని అన్నారు.ఈ పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు, ఒకే ఒక్క తెలుగువాడని కొనియాడారు.1957 లో శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పి.వి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రి గానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడని అన్నారు.1962 లో మొదటిసారి మంత్రి అయ్యాడని 1962 నుండి 1964 వరకు న్యాయ, సమాచార శాఖ మంత్రి గాను, 1964 నుండి 67 వరకు న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, 1967లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, 1968-71 కాలంలో న్యాయ, సమాచార శాఖ మంత్రి పదవులు నిర్వహించాడరని అన్నారు. కులప్రాబల్యం, పార్టీ అంతర్గత వర్గాల ప్రాబల్యం అధికంగా ఉండే ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో పీవీధి ఒక ప్రత్యేక స్థానం అని అన్నారు. నగర కాంగ్రెస్ కమిటి అద్యక్షులు,ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ పి వి నరసింహారావు గారు హంగూ ఆర్భాటాలు లేకుండా ఒదిగి ఉండే లక్షణం ఆయనదని కొనియాడారు. ఆర్థిక వ్యవస్థలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వనం ప్రదీప్త చక్రవర్తి (బాబు), నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతిచంద్రం,సయ్యద్ హుస్సేన్, గజ్జెల్లి వెంకన్న, పాలకుర్తి నాగేశ్వరరావు, బాలాజీ నాయక్, బండి నాగేశ్వరరావు, యాసబోయిన శ్రీశైలం,అమరనేని బాబూరావు, తలారి నాగభూషణం తదితర నాయకులు పాల్గొన్నారు.

## 14వ రోజు హాజరైన 1048 మంది పురుష అభ్యర్థులు...

**-తుది పరిక్షలకు అర్హత సాధించిన 566 మంది అభ్యర్థులు..**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్స్, కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా శుక్రవారం జరిగిన దేహదా రుఢ్య పరీక్షలకు 1048 మంది హజరై య్యారని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఇం దులో 566 మంది అభ్యర్థులు తుది పరిక్షలకు అర్హత సాధించారని తెలిపారు. ఈరోజు మొత్తం 1234 మంది అభ్యర్థులు హజరు కావాల్సి వుండగా 1048 మంది హజరై ఈవెంట్లలో పాల్గొన్నారని తెలిపారు.

## కైకాల మృతి విచారకరం : నామా

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

సీనియర్ సినీ నటుడు,మాజీ పార్లమెంట్ సభ్యులు కైకాల సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్ల మెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేసి, సంతాపం తెలిపారు. కైకాల మృతి పట్ల కుటుంబ సభ్యులకు , అభిమానులకు, ఆత్మీయులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుం బానికి ధైర్యాన్ని ప్రసాదించాలని దైవాన్ని వేడుకున్నారు. తెలుగు ప్రజలు గర్వించ తగ్గ నటుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. కైకాల నటుడిగా వైవిధ్యమైన విభిన్న పాత్రలను పోషించి, ప్రేక్షకుల ప్రేమాభిమానాలను సొంతం చేసుకున్నారని అన్నారు. ఆయన మృతి చలన చిత్ర పరిశ్రమకు,తెలుగు వారికి తీరని లోటుకల్గిందన్నారు. 60 ఏళ్లపాటు తన నటనతో తిరుగులేని నటుడిగా అశేషాభిమానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. ఎన్టీఆర్ తో కలిసి సాంఘిక, పౌరాణిక, జానపద చిత్రాల్లో నటించి, గొప్ప అభినయం చూపారని, మచిలీపట్నం ఎంపీ గా రాజకీయ రంగంలో కూడా తనదైన శైలీలో రాణించి, ప్రజలకు మరింత దగ్గరయ్యారని అన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు

## ఘనంగా గా సెమీ క్రిస్మస్ వేడుకలు



బూర్గంపహాడ్, డిసెంబర్ 23(విజయం న్యూస్ )

మండల కేంద్రమైన బూర్గంపాడులోని బైబిల్ మిషన్ బేతేలు ప్రార్థనా మందిరంలోశుక్రవారం గ్రాండ్ గా సెమీ క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు జన్మదిన పురస్కరించుకొని ప్రత్యేక గీతాలు, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదేవిధంగా దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలి స్తున్న పాలకుల కోసం, అధికారుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ముఖ్య అతిథిగా బూర్గంపాడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సిరిపురపు స్వప్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం యేసుక్రీస్తు ఎంతో త్యాగం చేశారని ఆమె అన్నారు. చాలా మంది జీవితాలలో యేసు క్రీస్తు బోధనలు,వాక్యాలు మార్పు తెచ్చా యని ఆమె అన్నారు. అందరూ సంతోషం తో, ఆనందంతో ఉండాలని ఆమె కోరారు. క్రిస్మస్ కేకును కట్ చేసి మిఠాయిలు పంచారు. బైబిల్ మిషన్ బేతేలు ప్రార్థన మందిరం పాస్టర్ జి. సుజీవ రాజు, పాస్టరమ్మ జి .రూప ఆధ్వర్యంలో సర్పంచ్ సిరిపురపు స్వప్న ను ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా చిన్న పిల్లల కిట్స్ అలరించాయి.ఈ కార్యక్రమంలో పాస్టర్ జి. సుజీవరాజు బూర్గంపాడు పాస్టర్స్ ఫెలోషిప్ కోశాధికారి పాస్టర్ జాన్ మార్క్, సభ్యులు పాస్టర్ పాల్ అభిషేక్, జి. ఆనంద రాజ్,టి. ఎమ్. కుమార్,షాలేమ్ రాజు, అద్భుత కుమార్, శారమ్మ ,విశ్వాసులు పాల్గొన్నారు.

# ఘటోత్కచుడు 'కైకాల' ఇకలేరు

**-ఆయన మృతి తెలుగు చిత్రసీమకు తీరని లోటు -మాజీ ఎంపీ పొంగులేటి**

(ఖమ్మం-విజయంన్యూస్):

హాస్య... నాయక... ప్రతినాయక పాత్రల్లో పోషించి తెలుగు సినిమా లెజండరీ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న కైకాల సత్యనారాయణ అకాల మృతిపట్ల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి తెలుగు చిత్రసీమకు తీరని లోటని పేర్కొన్నారు. రావణసురుడు, దుర్యోధనడు, ఘటోత్కచుడు, యముడు లాంటి అనేక విభిన్న పాత్రలతో తెలుగు సినిమా ప్రేక్షకులను కవ్వించి మెప్పించారని గుర్తుచేసుకున్నారు. సాంఘిక, పౌరాణిక, జానపద, చారిత్రక సినిమాల్లో నటించి తెలుగు సినిమా ఖ్యాతిని యావత్తు భారతదేశం గర్వించదగ్గ స్థాయికి తీసుకువెళ్లిన ఘనత కైకాలకే దక్కుతుందన్నారు. సినిమా రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ ప్రవేశించి ఎంపీగా ప్రజాసేవకు పాటుపడ్డ మహనీయుడు కైకాల సత్యనారాయణ అని కొనియాడారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు.

# ప్రముఖ నటుడు కైకాల సత్యనారాయణ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

(ఖమ్మం-విజయంన్యూస్)

ప్రముఖ చలనచిత్ర నటుడు కైకాల సత్యనారాయణ మృతి పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.చలన చిత్ర రంగంలో తొలితరం నటుడిగా పలు విభిన్నమైన పాత్రలను పోషిస్తూ తన వైవిధ్యమైన నటన ద్వారా, మూడు తరాల తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని పొందారని గుర్తుచేసుకున్నారు.కైకాల సత్యనారాయణ మరణం తెలుగు చలన చిత్ర రంగానికి తీరనిలోటని విచారం వ్యక్తం చేశారు.కైకాల సత్యనారాయణ గారి అత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మంత్రి పువ్వాడ తన ప్రగాఢ సానుభూతిన తెలిపారు.

# గ్రామాల్లో సీఆర్పీల పాత్ర చాలా కీలకమైంది

## – కూసుమంచి ఏడీఏ విజయ్ చందర్

(కూసుమంచి-విజయంన్యూస్)



కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో శుక్రవారం డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ వారి ద్వారా సిఆర్పి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సిఆర్పి లను ఉద్దేశించి మాట్లాడుతూ మిర్చి కోతలు మొదలైనందున ఇకనుంచి సీఆర్పీల పాత్ర మరింత కీలకమైనదని అందరూ బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. డిజిటల్ గ్రీన్, ఎన్జీవో ద్వారా కొత్త, పాత సీఆర్పీ లకు మిరప పంట నిర్వహణ పద్ధతుల వీడియో స్క్రీనింగ్‌లపై శిక్షణ ఇవ్వబడింది. కూసుమంచి రైతు వేదికలో నాణ్యత పరీక్ష సాధనం, అవుట్‌పుట్ అనుసంధానం కోసం కాల్గుడి మార్కెటింగ్ ప్లాట్‌ఫారమ్‌పై సిఆర్‌పిలకు వివరించడం జరిగింది. మిరప పంట యొక్క నాణ్యతను ఈ పరికరం ద్వారా అంచనా వేయొచ్చని, అధిక నాణ్యత కలిగిన మిర్చిని కాల్గుడి సంస్థ వారు మార్కెట్ కంటే అధిక ధరకు రైతు వద్ద నుండి కొనుగోలు చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఎస్.విజయ్ చంద్ర, మండల వ్యవసాయ అధికారి వాణి మరియు డిజిటల్ గ్రీన్ అధికారులు డాక్టర్ జ్యోతి, యశోద, కమలాకర్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ....

# నిరసనదినం పాటించిన ఆర్టీసీ కార్మికులు

## – నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు




(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఆర్టీసీ కార్మికులకు అమలుచేయాల్సిన రెండు వేతన సవరణలు,సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం, యాజమాన్యం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ,ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం డిపో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు నిరసన దినం పాటించి నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. శుక్రవారం ఉదయం నుండి ఖమ్మం డిపో జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గుడిబోయిన శ్రీనివాస్ (ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి) కన్వీనర్ గుండు మాధవరావు (స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కార్యదర్శి) ల ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు ఖమ్మంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన దినం పాటించారు.ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన 2017 మరియు 2021 సంవత్సరాలకు గాను చెల్లించాల్సిన రెండు వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని,2013 వేతన సవరణ బకాయిల (బాండ్స్) డబ్బులు వెంటనే చెల్లించాలని,ఆర్టీసీ కార్మికుల వేతనాల నుండి రికవరీ చేసిన ఉద్యోగుల పొదుపు మరియు పరపతి సహకార సంఘం (సిసిఎస్),ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) సొమ్ములను ఆయా సంస్థలకు ఆర్టీసీ యాజమాన్యం వెంటనే చెల్లించాలని, పెరుగుతున్న ప్రయాణికుల అవసరాల మేరకు కొత్త బస్సులు కొనాలని,రాష్ట్ర బడ్జెట్లో ఒక శాతం నిధులను ఆర్టీసీకి కేటాయించాలని,ఆర్టీసీలో అద్దె బస్సులను రద్దుచేసి ఆ స్థానంలో ఆర్టీసీ బస్సులు ప్రవేశపెట్టాలని,కార్మికులపై పెంచిన పనిభారాలను తగ్గించాలని,కార్మికులపై వేధింపులు ఆపాలని, పెండింగ్ లో ఉన్న సిసిఎస్ మరియు పిఎఫ్ రుణాలను వెంటనే విడుదల చేయాలని,సంక్షేమ మండళ్ళను రద్దుచేసి ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతి ఇవ్వాలని,ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని,అన్ని కేటగిరి లోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నినదించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ రీజినల్ నాయకులు పిల్లి రమేష్,సిరిపురపు సీతారామయ్య, ఎస్కే.పర్వీనా,డిపో కమిటీ నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు, భుజంగర్, ఐతగాని రాజీవ్, బుగ్గవీటి లింగమూర్తి, శ్రీనివాసరాజు, రాజనాల నాగమల్లేశ్వరరావు, రమాదేవి, రాజమణి, పద్మ, భాగ్యలక్ష్మి, సునీత, శైలజ, నాగవీర, సీతమ్మ, సత్యావతి, తిరుపతమ్మ, పులిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యకాస బహిరంగ సభా స్థలి పరిశీలించిన తమ్మినేని



(ఖమ్మం-విజయం న్యూస్)

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈనెల 29న ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్ఆర్%ఉ%జీఎన్ఆర్ లో నిర్వహించే బహిరంగ సభాస్థలిని సీపీఐ (ఎం) నేతలు శుక్రవారం పరిశీలించారు. ఈ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ హాజరుకానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకు సుమారు లక్షమంది వచ్చే అవకాశాలు ఉండటంతో దానికి తగిన రీతిలో ఏర్పాట్లు ఉండాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సూచించారు. సభా ప్రాంగణంలో వేదిక ఎటువైపు, ఎలా ఉండాలి? అనే అంశాలుపై పార్టీ నేతలతో గ్రౌండ్ లోనే కొద్దిసేపు ముచ్చటించారు. బహిరంగ సభ ముఖ్య అతిథి ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాబట్టి తగిన భద్రత కల్పించేలా పోలీసులను సంప్రదించాలన్నారు. తమ్మినేని వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం ఉన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా కరుణామయుని జనన వేడుకలు






(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

క్రిస్మస్ వేడుకను ఖమ్మం నగరంలోని "స్మార్ట్ కిడ్జ్" పాఠశాల యందు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో పూరిపాక సెట్టింగు నిర్వహించి "ఏసుక్రీస్తు" జన్మ వృత్తాంతం వివరించే విధంగా విద్యార్థులు ప్రదర్శించారు. మేరీ మాత శాంతా క్లాజా దేవదూతలు తదితర వేషాధరలతో విద్యార్థులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ ట్రీ ఏర్పాటు చేసి క్రిస్మస్ తాతయ్య శాంతా క్లాజా చిన్నారులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య క్రిస్మస్ కేక్ పాఠశాల చిన్నారులతో కట్ చేయించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, ఏసుక్రీస్తు బోధనలు మంచి వైపు అడుగులు వేసే విధంగా శాంతి బోధించే ఆయన సూక్తులు ఎంతో ఆదర్శనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మరి వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.